సభ్యులకు మాత్రమే

ECHOES INDIA

శ్రీ రామచంద్ర మిషన్ ®

జూలై 2014 సంపుటి 7, సంచిక 4



## మణపక్కం సమాచారాలు

**మే 2014**

**భండారా అనంతరం:** భండారా అయిపోయినందున అభ్యాసీలంతా ఆశ్రమం నుండి వెళ్ళిపోతారని, ఆశ్రమం ఖాళీ అవుతుందని మాస్టర్ బాధతో అన్నారు. మాస్టర్‌గారు మూడు రోజులూ ఉదయపు సత్సంగాలు నిర్వహించడం వల్ల ఈ భండారా ప్రత్యేకతని సంతరించుకొంది. వారి ఆరోగ్యం మెరుగ్గా ఉండడంతో వారికి వీలైనప్పుడల్లా కాటేజీలో జరిగే చర్చల్లో, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మే 3, శనివారం రోజున ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత మాస్టర్ చాలా మందిని కలిశారు, తర్వాత వారు సిట్టింగ్ ఇవ్వాలనుకున్నారు. వారు ప్రత్యేకించి కొంతమందిని పిలిచి వారికి సుధీర్ఘమైన సిట్టింగ్ ఇచ్చారు, సిట్టింగ్ జరుగుతున్నప్పుడు మిగతా వారిని బయట ఉండమన్నారు. ఆ తర్వాత ఉదయమంతా వారు తమ ఆఫీసులో కొంత మంది అభ్యాసీలతో మాట్లాడుతూ గడిపారు.

**క్రొత్త గోల్ఫ్ కార్ట్:** పేరుగా విడతీయడానికి వీలు ఉండి, విద్యుత్ ఆధారంగా పనిచేసే కుర్చీ ఉన్న ఒక క్రొత్త గోల్ఫ్ కార్ట్‌ని మాస్టర్‌గారి కోసం తెప్పించారు. ఈ క్రొత్త గోల్ఫ్ కార్ట్, మాస్టర్‌గారిని వారి వీల్ చెయిర్ సహా పైకెత్తి సరైన స్థానంలో ఉంచుతూ గోల్ఫ్ కార్ట్‌తో అనుసంధానమౌతుంది. మాస్టర్‌గారు ఈ క్రొత్త గోల్ఫ్ కార్ట్‌లో ఒక రౌండ్ వెళ్ళారు, ఇది వారిని బాగా ఆకట్టుకొంది. గోల్ఫ్ కార్ట్ ఎక్కడం, దిగడం వారికి చాలా సులువయ్యింది; మాస్టర్‌గారు తరచుగా బయటకు వచ్చి తిరగడానికై ఎదురు చూస్తున్నారు.

భార్గవ్ చెన్నైలో ఉండడంతో మాస్టర్‌గారు అతనితో, తమ కుటుంబ సభ్యులతో సమయాన్ని గడిపారు. వారు విశ్రాంతి తీసుకోకుండా మాట్లాడుతూనే ఉన్నారు, సా.॥ 5:30 కి భార్గవ్ క్రొత్త గోల్ఫ్ కార్ట్‌ని నడపగా మాస్టర్ ఒక రౌండ్‌కి వెళ్ళారు.

కొన్ని రోజుల్లో ఉ.॥ 5:00 గం॥ కే ధ్యానం చేసుకోవడానికి లేవడం, వార్తలు వినడం, బ్రేక్‌ఫాస్ట్ మరియు ఈ–మెయిల్స్ చూడటం ఇలా వారు తమ దినచర్యని పునః ప్రారంభించారు. భారతదేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియని వార్తల ద్వారా వారు చురుకుగా అనుసరించేవారు. బాగా లీనమై, నిశ్శబ్దంగా వార్తల్లో వచ్చే అన్ని విషయాలని వారు గమనించేవారు. ప్రత్యేకించి ఎన్నికలలో రాబోయే ఫలితాలను, ఎన్నికల విశ్లేషకుల అభిప్రాయాల్ని ఉత్సాహంగా చూసేవారు.

**గురుభాయి కుటుంబ సందర్శన:** బాబూజీగారి గురుసోదరుల కుటుంబం ఒకటి మాస్టర్‌గారిని కలవడానికి వచ్చారు. మాస్టర్‌గారు బాగా అలసిపోయి ఉన్నప్పటికీ, అది ఆయన విశ్రాంతి సమయం అయినప్పటికీ ఆ కుటుంబాన్ని కలిసి అందరికీ సిట్టింగ్ ఇచ్చారు.

మాస్టర్‌గారు, మహాదేవ్, మహాభారత్ ఇంకా బుద్ధ TV








సీరియళ్ళని క్రమం తప్పకుండా చూస్తున్నారు. వీటి ద్వారా తాను చాలా విషయాలు నేర్చుకొంటున్నానని ఇది వరకే వారు చాలా సార్లు చెప్పారు. మాస్టర్‌తో పాటు ఈ సీరియల్స్ చూసే కొందరు అభ్యాసీలకి హిందీ రాదు, మాస్టర్‌గారు, సీరియల్ చూస్తూ అందరికీ సంభాషణల్ని అనువదించి చెప్పేవారు.

మే 19 ఉదయాన 10:30 కి మాస్టర్‌గారు ఒక మాల్‌కి వెళ్ళారు. అక్కడ వారు చాలా సమయం గడిపి మధ్యాహ్నం 2 గం॥ కి రెస్టారెంట్‌కి వెళ్ళారు. దాదాపు 15 మంది అభ్యాసీలతో వారు భోజనం చేశారు. మాస్టర్ కొద్దిగానే తిన్నప్పటికీ మిగతా వారందరికీ కావల్సిన వాటిని ఆర్డర్ చేసారు. ఆయన, తాను ఒక సంపూర్ణ అతిథేయిగా ఉన్నారు. దురదృష్టవశాత్తు ఇలా బయటకు వెళ్ళి తిరిగి రావడంతో ఆయన బాగా అలసిపోయి ఒళ్ళు నొప్పులతో బాధపడ్డారు. తర్వాత రెండు రోజులు వారు జ్వరంతో బాధపడ్డారు, డాక్టర్లు వారికి తగు చికిత్స చేశారు. కొద్ది రోజుల్లోనే వారి ఆరోగ్యం మెరుగయ్యింది.

**నేర్చుకోవడం – ఒక నిరంతర ప్రక్రియ :** మే 23 న మాస్టర్ కొందరు రష్యన్ అభ్యాసీలని సిట్టింగ్‌కి పిలిచారు. సిట్టింగ్ తర్వాత, మాస్టర్ తాను తిరిగి రష్యన్ భాష నేర్చుకోవడానికి ఉత్సాహంగా ఉన్నానని చెప్పారు. వారు సో॥ అలెక్సీని పిలిచి రష్యన్ పాఠాలని రికార్డ్ చెయ్యమన్నారు, తద్వారా వారు ఆ పాఠాల్ని తర్వాత వినొచ్చు. "రికార్డ్ చెయ్యడం, తిరిగి వినడం మరియు నేర్చుకోవడం ద్వారా తానే స్వయంగా పాఠాల్ని తయారు చేసుకొంటున్నానని" మాస్టర్ చెప్పారు.

మే 24, 2014 శనివారం : పాండిచ్చేరి నుండి వారాంతానికి దాదాపు 60 మంది అభ్యాసీలు వచ్చారు. సాయంత్రం 6 గం॥కి మాస్టర్ కాటేజీ బయట కూర్చొని దాదాపు 45 నిముషాలు వారితో గడిపారు.

మే 25 ఆదివారం, సోదరి ప్రియ మరియు సో॥ కృష్ణల వివాహ వార్షికోత్సవం. మాస్టర్ లేవగానే అందరికీ ప్రసాదాన్ని పంచారు. ఉ॥ 7 గం॥కి అక్కడున్న వారందరికీ సిట్టింగ్ ఇచ్చారు.

మే 25 సోమవారం, మాస్టర్ వారి ఆరోగ్య రీత్యా పరీక్షలకై MIOT హాస్పిటల్‌కి వెళ్ళారు. పరీక్షా ఫలితాలు సానుకూలంగా వచ్చాయి. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మాస్టర్ వీక్షించారు.

**లాలాజీ మెమోరియల్ ఒమెగా ఇంటర్నేషనల్ స్కూల్ :** CBSE 10, 12 తరగతులకు పరీక్షా ఫలితాలు వచ్చాయి, ఒమెగా స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించింది. 142 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకి హాజరవ్వగా అందరూ ఉత్తీర్ణులయ్యారు, 9 మందికి 10 CGPA స్కోర్ వచ్చింది. మాస్టర్ చాలా సంతోషించారు, అందరితో ఈ విషయం గురించే మాట్లాడ సాగారు.





"స్మరణ ఒక ప్రేమికుని తన ప్రియతమునికి చేరువ చేస్తుంది. ఈ సాన్నిహిత్యం అనంతమైనది. ప్రేమానుబంధం ఎంత అధికమైతే ఆ పరమాత్మునికి అంతగా సన్నిహితులమౌతాం. మనకీ బాంధవ్యం వారసత్వంగా సంక్రమిస్తుంది. ఆ పరతత్వానికి అతి దగ్గరగా నీ స్థానాన్ని పదిల పరుచుకోవడానికి కృషి చేయాలి. దానిని అభివృద్ధి చేసుకోవడం మీరు చేయవలసిన పని."

బాబూజీ మహరాజ్

"రామచంద్రుని సంపూర్ణ రచనలు, సంపుటి – 1, 2వ నియమం"



## కేరళ ప్రిఫెక్ట్‌ల సెమినార్

మే 30, 31 జూన్ 1, 2014

మణపక్కంలో జరిగిన సెమినార్‌కి హాజరవ్వడానికి కేరళ నుండి దాదాపు 65 మంది ప్రిఫెక్ట్‌లు వచ్చారు. మొదటి రోజు సో॥ కమలేష్ అందరినీ ఉద్దేశించి మాట్లాడారు. ప్రిఫెక్ట్‌లు ఒకరికొకరు వ్యక్తిగత సిట్టింగ్స్ ఇవ్వడంతో పాటు, సెమినార్ జరిగిన అన్ని రోజులు వివిధ కార్యక్రమాలు జరిగాయి. మాస్టర్ గారి కొటేషన్స్‌పై చర్చించడం, అభిప్రాయాలను పంచుకోవడం, సో॥ రాజేష్ రాథోడ్ నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమం, ఇంకా 'సేవ' అన్న అంశంపై ప్రసంగించడం – ఈ కార్యక్రమంలో భాగంగా జరిగాయి. సేవ చేస్తున్నప్పుడు మనల్ని స్వయంగా గమనిస్తూ ఉండడం, సంభాషణ సమయంలో మూల సూత్రాలపై మనసు పెట్టడం, సంపూర్ణంగా, సూక్ష్మంగా వినడం, సహనం అనే అంశాలపై ఈ కార్యక్రమంలో దృష్టి సారించడం జరిగింది. ఈ సెషన్‌లో ఉన్న క్రియాత్మక కార్యక్రమం మేడపై తోట పెంచడం (రూఫ్ టాప్ గార్డెనింగ్). ప్రిఫెక్ట్స్ అందరూ కలిసి గ్రంథాలయం కప్పుపైన ఒక కూరగాయల తోటని తయారు చేశారు. మే 31 న మాస్టర్ ప్రిఫెక్ట్‌లను అందరినీ కలిసి, వారికి సిట్టింగ్ ఇచ్చారు. చిన్న సెంటర్లని చిన్న చిన్న అవసరమైన పనులతో చురుకుగా ఉంచడం అనే అంశంపై సో॥ కమలేష్ గారివీడియో, శుద్ధీకరణపై మాస్టర్ గారి వీడియోల ప్రదర్శనతో ఆదివారం నాడు ఈ కార్యక్రమం ముగిసింది.

## ఒమెగా పూర్వ విద్యార్థుల మూడవ సమావేశం

జూన్ 9 – 14, 2014

జూన్ 9 న సో॥ కమలేష్ గారి సత్సంగ్‌తో ఈ సెమినార్ ప్రారంభమయ్యింది. వెంటనే అందరూ సెమినార్ హాల్లో సమావేశమయ్యారు, సో॥ కమలేష్ కొద్దిసేపే అయినా జ్ఞానాన్ని పెంపొందించేలా ఉపన్యసించారు. మిగతా రోజులు ఉపన్యాసాలతో, ఆశ్రమాన్ని సందర్శించే అభ్యాసీలతో వివిధ కార్యక్రమాలు, స్వయంసేవ, ముందు జరగబోయే సాంస్కృతిక కార్యక్రమాలకై సాధనతో పాటు ఎప్పటిలానే ధ్యానం, సాధన జరిగాయి. వారు పాల్గొన్న కార్యక్రమాలు, వినోదంతో పాటు జ్ఞానవంతమైనవై ఉండి జీవితంలోని వివిధ అంశాలు, విలువలను స్పృశించాయి. అందరూ 12వ తేదీన కాటేజీలో మాస్టర్‌గారి వద్ద సిట్టింగ్ తీసుకున్నారు. వారు ఒక చిన్న ప్రసంగాన్ని ఇస్తూ, జూన్ 14 వ తేదీని ఒమెగా పూర్వ విద్యార్థుల (అలూమ్ని) రోజుగా ప్రకటించారు. 14 న వారు LMOISని సందర్శించి వారి ఉపాధ్యాయులతో, వార్డెన్‌లతో సమయాన్ని గడిపి, వారికి, జూనియర్లని ఉత్తేజపరచడానికి చేయవలసిన కొన్ని సూచనలు ఇచ్చారు. ఆశ్రమానికి తిరిగి వచ్చాక, సెమినార్ చివరి అంశమైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అందరూ అద్భుతంగా ప్రదర్శించారు, వారందరికీ మళ్ళీ ఒకసారి మాస్టర్‌ని కలిసే అవకాశం దొరికింది, వారు మాస్టర్‌తో ఒక గ్రూప్ ఫోటో తీసుకున్నారు. పాల్గొన్నవారందరూ ఈ కార్యక్రమాన్ని ఫలవంతమైనదిగా, చిరస్మరణీయమైనదిగా అనుభూతి చెందారు.

## కొత్త ప్రిఫెక్ట్‌లను సిద్ధం చేయడానికి సదస్సు

మే 31 – జూన్ 14, 2014

ప్రిఫెక్ట్‌లను తయారుచేసే ప్రక్రియలో భాగంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 27 మంది ప్రిఫెక్ట్‌లు కాబోయే అభ్యర్థులు మణపక్కంలో రెండు వారాల పాటు జరిగిన సెమినార్‌లో అత్యంత శ్రద్ధగా పాల్గొన్నారు. ప్రిఫెక్ట్‌లుగా సిద్ధం చెయ్యడానికి సిట్టింగ్‌లతో పాటు ఉదయం వేళల్లో వర్క్‌షాప్‌లు, సాయంత్రం పూట ప్రిఫెక్ట్ పనికి సంబందించిన మాస్టర్‌గారి, సో॥ కమలేష్‌ల వీడియోలు ప్రదర్శించేవారు. వీడియో ప్రదర్శనల అనంతరం, వారి అవగాహనాను మరింత సంపూర్ణం చేయడానికి, ఆ ఆంశాలపై చర్చలు జరిగేవి. సత్యోదయం నుండి కొన్ని అధ్యాయాలను గ్రూపులుగా చర్చించడం జరిగింది. రెండు సెషన్స్ స్వయంసేవకై ఉద్దేశించబడ్డాయి – ఇందులో భాగంగా తోటపని మరియు చదును చేసే పనులు చేశారు. సెమినార్ ముగింపుగా వెన్నెలలో జరిగిన విందులో పాల్గొన్నవారందరూ సో॥ కమలేష్‌తో సమయాన్ని గడిపారు.



## సహజమార్గం పట్ల నా దృక్పథం

పన్వేల్, ముంబయి

బెంగళూరు CREST డైరెక్టర్ సో.॥ మోహన్‌దాస్ హెగ్డే మే 25 న ముంబయి సందర్శించినప్పుడు 80 మంది అభ్యాసీలతో పన్వేల్ ఆశ్రమంలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ "సహజమార్గం పట్ల నా దృక్పథం" అనే అంశంపై తమని తాము పరిశీలించుకొని తమ అభిప్రాయాలని; సహజమార్గంలో చేరినప్పటికీ, ఇప్పటికీ తమ దృక్పథం ఎలా ఉంది అని తమ అనుభవాన్ని పంచుకొన్నారు.

మాస్టర్ మనకిచ్చే మొదటి సిట్టింగ్ ఎంతో శక్తివంతమైనదని, ఆ తరుణంలో ఆధ్యాత్మికతా బీజం నాటబడి, ఆత్మ జాగృతం చేయబడుతుంది అని అందరికీ ఆయన వివరించారు. మాస్టర్ గారి కృషి విలువని అర్థం చేసుకొని, తమ ఆధ్యాత్మిక ప్రగతికై అందరూ పాటుబడతారా అని ఆయన ప్రశ్నించారు. ప్రార్థన, ఇంకా లక్ష్యం పట్ల స్పష్టతల ప్రాముఖ్యతను ఆయన నొక్కి వక్కాణించారు.

## పరమాకుడి సెంటర్ – ZIC గారి సందర్శన

తమిళనాడు (2అ) జోనల్ ఇన్‌చార్జ్ సో॥ రామనాథన్ పరమాకుడి సెంటర్‌ని మే 17 న సందర్శించారు. పరమాకుడి, మనమదురై, రామనాథపురం సెంటర్ల నుండి 64 మంది అభ్యాసీలు, ప్రిఫెక్టులు హాజరయ్యారు. ఉదయం సత్సంగ్ తర్వాత అహ్వానింపబడ్డ 20



మందితో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ప్రిఫెక్ట్ సోదరులు రామనాథన్, రాధాకృష్ణన్, కుమార్ మరియు భాస్కరన్‌లు ధ్యానం అవసరాన్ని, సహజమార్గ మౌలికాంశాల గురించి, ప్రభావాన్ని గురించి వివరించారు. ఆహ్వానితులలో 10 మంది సహజమార్గ సాధనకు సంసిద్ధులయ్యారు, వారిలో 8 మంది వెంటనే మొదటి సిట్టింగ్‌లు తీసుకున్నారు.

అభ్యాసీలు తమ అనుభవాలు, ధ్యానం వల్ల ప్రయోజనాల గురించి మాట్లాడాక సాయంత్రపు సత్సంగ్‌తో ఈ కార్యక్రమం ముగిసింది.

## బెంగళూరు IISc అభ్యాసీల మణపక్కం సందర్శన



బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ కాంపస్‌లో ఇప్పుడు దాదాపు 30 మంది అభ్యాసీలు ఉన్నారు. జూన్ 7, 8 తేదీల్లో, ఇన్‌స్టిట్యూట్ గౌరవ ఆచార్యులు, ప్రిఫెక్ట్ సోదరులు డా.॥ A. పెరుమాళ్ వారికి తోడుగా BMA మణపక్కం ఆశ్రమాన్ని సందర్శించారు. వారు సత్సంగ్‌లలో పాల్గొనడంతో పాటు, స్వయంసేవలో భాగంగా – ఆనందంగా మామిడిపళ్ళు కోశారు. వారి సందర్శనలో ముఖ్య విషయం, మొదటిరోజు సాయంత్రం వారు మాస్టర్‌ని కలవడం; మాస్టర్‌గారు ప్రతి ఒక్కరి గురించి తెలుసుకొని అందరినీ ఆశీర్వదించారు.

వాళ్ళందరూ, ఆదివారం సత్సంగ్ తర్వాత, మిషన్‌లో ఉన్న ముగ్గురు పరిపక్వ అభ్యాసీలు – సో॥ V.K సోమకుమార్, సో॥ A.P దొరై, అల్బర్టో లాఫ్రాంకీలను కలిశారు. మాస్టర్, మిషన్, మెథడ్ గురించి వారు ఎన్నో ప్రశ్నలకు సమాధానమిచ్చారు. వారి సమాధానాలు ఆసక్తికరమైన సంఘటనలతో, వారి స్వంత అనుభవాలతో వైవిధ్యంతో ఉన్నాయి. గ్రూపులోని అభ్యాసీలందరూ, ఆధ్యాత్మికంగా వృద్ధి చెందామన్న భావనతో, వారి సాధనని మునుపటి కంటే అధికమైన ప్రేరణతో ఇంకా బాగా చెయ్యాలన్న భావనతో తిరుగుప్రయాణం చేసారు.

## ఫాకల్టి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఖరగ్‌పూర్



ఫిబ్రవరి 2014లో, పాట్నాలో జరిగిన జోనల్ సమావేశంలో, ప్రస్తుతం బీహార్, ఝార్ఖండ్‌లలో నిర్వహిస్తున్న 'సాధనపై సంపూర్ణ అవగాహన' (గ్రౌండింగ్ ఇన్ ప్రాక్టీస్) కార్యక్రమానికి మరింత ఊపును, ఉత్సాహాన్ని అందించటానికి ఎక్కువ సంఖ్యలో వాలంటీర్ల అవసరం ఉందన్న భావన కలిగింది. దీనికోసం, క్రెస్ట్ ఖరగ్పూర్ లో సో. మనోజ్ తివారి (జోన్ 17, 20 వ జోన్ల ఇన్ ఛార్జ్), బీహార్ నుండి 34 మంది, ఝార్ఖండ్ నుండి 22 మంది, పశ్చిమ బెంగాల్, ఉత్తరసిక్కింలనుండి ఇద్దరు ఇంకా పశ్చిమ బెంగాల్ (దక్షిణం) నుండి 18 మంది అభ్యాసీలకు ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు.

సోదరి నందిత మాథుర్, ఛవి సిసోడియా, సోదరులు సంతోష్ శ్రీనివాసన్, ఆల్బర్టో లఫ్రాంకీల సహాయంతో, క్రొత్త వాలంటీర్ శిక్షకులు, తాము బాగా నేర్చుకొని, తమకోసమే కాకుండా, కార్యక్రమానికి వచ్చినవారికి నేర్పించడానికై బాగా తయారయ్యారు.

కార్యక్రమం ముగిసిన తర్వాత, అభిప్రాయ సేకరణ (ఫీడ్‌బాక్) సమయంలో, కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, చాలా నేర్చుకున్నామని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. లోతైన చింతన, కృషి తో ఎన్నో సూక్ష్మాలను అవగతం చేసుకోవటమే కాక, అందరిలో ఎంతో సంతోషం, ముఖ్యంగా సోదరభావం కలిగాయి. కార్యక్రమం ముగిసేనాటికి, యాభైమంది జి.ఐ.టి.పి. ను నిర్వహించటానికి ముందుకు రాగా, మరో ఇరపై అయిదుమంది వారికి సహకరించటానికి ముందుకొచ్చారు.



## ప్రిఫెక్ట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, జబల్పూర్

ఎమ్.పి (తూర్పు, పశ్చిమ) మరియు విదిశ కు చెందిన ప్రశిక్షకులకు, జూన్ అయిదునుండి ఎనిమిది వరకు జబల్పూర్ జోనల్ ఆశ్రమంలో 'ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమం' నిర్వహించబడింది. సో.॥ సంతోష్ శ్రీనివాసన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి 'వర్క్ యువర్ హార్ట్ టు డెవలప్ యువర్ హార్ట్' (హృదయాన్ని పెంపొందించుకోవటానికి, హృదయాన్ని ఉపయోగించండి) అన్న శీర్షికను మాస్టర్ గారు సూచించారు. కార్యక్రమానికున్న ప్రత్యేకత ఏంటంటే, దీనికి నిర్దిష్ట ప్రణాళిక అంటూ ఏమీ లేకుండా – హృదయభావాలను అనుసరిస్తూ, నిశబ్దంగా కొనసాగింది. పాల్గొన్నవారంతా, ఆధ్యాత్మిక ఔత్సుకతను, తృష్ణను అనుభూతి చెంది, హర్షాన్ని వ్యక్తం చేసారు.

## పునఃజాగృతి – ఉత్తర తమిళనాడు

జోన్ 2 కు చెందిన సేలం, కృష్ణగిరి, పెల్లూర్లలో మే ఇరపై అయిదున, హరూర్‌లో జూన్ ఒకటిన, 'సచ్ఛీల నిర్మాణానికి దశనియమాల వినియోగం' అన్న అంశంపై ఆధ్యాత్మిక సమావేశం జరిగింది. ఆ అంశంపై అభ్యాసులకు అవగాహన కల్పించేందుకు, ఆయా సెంటర్ల నుండి సోదరి ఎజిలరాసి, సోదరులు రఘుపతి, సుదర్శన్, మురుగరాసన్‌లను ఆహ్వానించారు. ఒకటవ నియమాన్ని, మూడవ నియమాన్ని కార్యక్రమాంశాలుగా తీసుకొన్నారు.

కార్యక్రమమంతా, బాబూజీగారి, మాస్టర్ గారి ఉల్లేఖనాలతో, వారిరువురి మధ్యనున్న బంధాన్ని తెలిపే అంశాలతో, ఎంతో ఉత్సాహంగా, సజీవంగా సాగింది. ఈ అంశాలకు సంబంధించి తమ అభిప్రాయాలను, నిజజీవితంలోని అనుభవాలను పంచుకోవటం పై కూడా దృష్టి సారించారు. కార్యక్రమం ఎంతో ఆనందాన్ని కలిగించింది. పాల్గొన్న వారంతా తమతో ఆ స్ఫూర్తిని తీసుకెళ్ళి, మిగిలినవారికి పంచే ప్రయత్నం చేస్తున్నారు.


హరూర్


సేలం


కృష్ణగిరి






## గుజరాత్, నవసారిలో ధ్యానమందిర ప్రారంభోత్సవం

గుజరాత్ లో అన్నింటికన్నా పాత సెంటర్రైన నవసారిలో ఆశ్రమానికి ఒక పెద్ద స్థలం ఉంది. అభ్యాసులకు అక్కడ ధ్యాన కేంద్రం ఏర్పాటు చేసుకోవాలన్న కోరిక చాలా కాలంగా ప్రబలంగా ఉంది. తమ కలను నెరవేర్చుకోటానికి వారంతా కృషి చేసి, ఒక తాత్కాలిక ధ్యానమందిరాన్ని నిర్మించుకున్నారు. మాస్టర్ గారి అనుమతితో, మే 11, 2014 న అక్కడి 6బి జోన్ ఇన్–చార్జ్ సో.॥ సురేంద్ర అగర్వాల్, నవసారి దాని చుట్టుపక్కల సెంటర్లైన చిఖ్లి, బిల్లిమొర మరియు అమల్సాద్ సెంటర్లనుండి వచ్చిన సుమారు వందమంది అభ్యాసీలతో సత్సంగం నిర్వహించారు. ఆ సందర్భంగా అక్కద ధ్యానమందిరపు ఆవశ్యకతను వివరిస్తూ, సమయం మించిపోతోందని, అందరూ ఎల్లవేళలా గమ్యంపట్ల ధ్యాసతో ఉండాలని, తమ ఈ కాంతికేంద్రాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇప్పుడు ఆదివారం సత్సంగ్‌ను, నవసారి కేంద్రానికి మార్చారు. అక్కడున్నవారంతా, మాస్టర్ గారి సాన్నిధ్యాన్ని అనుభూతి చెందారు. నవసారి సెంటర్–ఇన్–చార్జ్ సో. నితిన్ హరియాణి నవసారిలోని వాలంటీర్ల కృషిని, వల్సాడ్ నుండి వచ్చిన వాలంటీర్ల కృషిని అభినందించారు.

## జోనల్ మీటింగ్, హర్యానా

A జోన్ 21 – మే ఇరవైఅయిదున, సోనిపత్ ఆశ్రమంలో ఒక సమావేశం జరిగింది. దీనికి జోనల్–ఇన్–చార్జ్ డా.॥ సత్య ఎన్. మొండల్ సారధ్యం వహించారు. హర్యానా కు చెందిన అన్ని కేంద్రాల ప్రిఫెక్ట్‌లు, కోఆర్డినేటర్లు, ఫెసిలిటేటర్లు, వాలెంటీర్లు, సెంటర్–ఇన్–చార్జులు, అందర్నీ దీనికి ఆహ్వానించారు. సెంటర్–ఇన్–ఛార్జులందరూ తమ సెంటర్ల జరుగుతున్న కార్యక్రమాలపై దృశ్య వివరణలను ఇచ్చారు. జోనల్ ఇన్–చార్జులు – ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్, యూ–కనెక్ట్, క్రెస్ట్, వాల్యు ఎడ్యుకేషన్, ఎస్సే రైటింగ్, ఐ.టి., అభ్యాసి రిజిస్ట్రేషన్, వాలంటీర్ సర్వీసెస్, ఎఖోస్ న్యూస్‌లెటర్, హిస్టరీ, అకౌంట్స్ మొదలైన అంశాలపై దృశ్య వివరణలను ఇచ్చారు. ఆ తరవాత క్రొత్త కేంద్రాలను తయారుచేయటం ఎలా, అన్న విషయంపై చర్చ జరిగింది. కొన్ని కేంద్రాలను కలిపి మొత్తం అయిదు సెంటర్ల సమాహారంగా ఏర్పాటు చేసి, ఉన్న వనరులను పూర్తిగా వినియోగించుకుని క్రొత్త సెంటర్లు, ఇంకా మారుమూలలనున్న సెంటర్ల అభ్యాసీలకు ఉపయోగపడేలా చేయాలని నిర్ణయించారు.



## మిషన్ కార్యక్రమాలపై శిక్షణ, షాజహాన్‌పూర్

వి.బి.ఎస్.సి., ఓపెన్ హౌస్, హోమ్ గేదరింగ్స్, ఎస్సే ఈవెంట్స్ వీటన్నిటినీ ఏ విధంగా నిర్వహించాలనే అంశంపై షాజహాన్‌పూర్ లోని యోగాశ్రమంలో, మే తొమ్మిది నుండి పదకొండు వరకూ మూడు రోజుల సదస్సు జరిగింది. ఇందులో జోన్ 12బి కి చెందిన పదకొండు మంది ప్రిఫెక్ట్‌లు, నలభైయొక్క మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఉపన్యాసకుల్లో మిషన్ సెక్రెటరి సో. ఉమాశంకర్ బాజ్‌పాయి, జోనల్–ఇన్–చార్జ్ సో.॥ ప్రభాత్ కుమార్ ఉన్నారు. పాల్గొన్నవారిలో కొత్త ఉత్సాహం, ఆలోచనలు ఊపందుకున్నాయి. వారు తమ తమ కేంద్రాల్లో వి.బి.ఎస్.ఇ. కార్యక్రమాలను నిర్వహిస్తామని తీర్మానించుకున్నారు. అలాగే ఎస్సే రైటింగ్ కార్యక్రవ వాన్ని ఎలా నిర్వహించాలనే దానిపై కూడా చర్చ జరిగింది.

## యువజన సదస్సులు



### బనశంకరి ఆశ్రమం, బెంగళూరు

జూన్ 14, 15 వారాంతంలో నివాస సౌకర్యంతోబాటుగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, 35 మంది బెంగుళూరు యువత పాల్గొన్నారు. శనివారం నాడు పాల్గొన్నవారి పేర్లను నమోదు చేసుకోవడం, పరిచయ కార్యక్రమం, పరస్పర పరిచయం పెంపొందించి, బిడియాన్ని తగ్గించి అందరూ హృదయపూర్వకంగా కార్యక్రమంలో పాల్గొనడానికి సాయపడే ఐస్–బ్రేకర్ ఆట తరువాత "భావ ప్రకంపనాలు – ప్రతిబింబాలు", "పూర్వాభిప్రాయము – నిశ్చయ ధోరణి" అనే అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశాల్లో పాల్గొన్నవారికి చర్చాంశాలపై అంతర్మథనానికి, తమ ఆలోచనలు తెలియజేయడానికి కావలసినంత సమయాన్ని ఇచ్చారు. తదుపరి ఈ అంశాలమీద చిన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతరం, ఈ అంశంపై మాస్టర్‌గారి ప్రసంగపు వీడియోను ప్రదర్శించారు. మధ్యాహ్న సమయాన్ని సేవా కార్యక్రమాలకి వినియోగించారు. "ప్రకృతి తో మమేకమై ఉండటం" అన్న కార్యక్రమం, సరళంగా ఉండడం అన్నదానికి అర్థం ఏమిటి, మనం జీవితాన్ని కోరికలకు అనుసరించి కాకుండా మన అవసరాలకు తగినట్లుగా మాత్రమే ఎలా జీవించడం అన్న అంశాల ఆధారంగా జరిగింది.

ఆదివారం జరిగిన మొదటి సమావేశంలో అనుభవజ్ఞులైన అభ్యాసీల ఆధ్వర్యంలో, సహజ మార్గ సందేశాన్ని వ్యాప్తి చేయడం ఎలా, జీవితంలో సమతుల్యత పాటించడం, ఆశ్రమంలో సేవాకార్యక్రమాల్లో పాల్గొనడం వంటి విషయాలమీద చర్చించారు. మధ్యాహ్నం భోజనం తరువాత ఒక సోదరుడు, 'స్వాగత కేంద్రం'లో సహజ మార్గం పట్ల ఉత్సాహాన్ని చూపిన వారితో పరస్పర సంభాషణ ఎలా జరుగుతుందో వివరించారు. ఆసక్తి వున్నవారికి ఈ విషయం మీద శిక్షణనిస్తామని చెప్పారు. సమావేశంలో చివర్లో భావ వ్యక్తీకరణపై చర్చించారు – భావ వ్యక్తీకరణకున్న ప్రాముఖ్యతను ఒక ఆట ద్వారా తెలియజేశారు. అనంతరం స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలున్న చిన్న చిన్న వీడియోలు ప్రదర్శించారు. "పిక్ అండ్ టాక్" కార్యక్రమానికి కావలసిన అవగాహన ఈ ఆట ద్వారా పాల్గొన్నవారికి కలిగింది. ఈ కార్యక్రమంలో అందరినీ చిన్న బృందాలుగా విభజించి, అందులో ఒకరిని ఒక విషయాన్ని ఎంచుకొని, బహిరంగ ప్రసంగాలు ఎలా చేయాలన్న దానిపై ఇవ్వబడిన సూత్రాలను దృష్టిలో ఉంచుకుంటూ ఒక ప్రసంగాన్ని ఇవ్వమని చెప్పారు. కార్యక్రమం చివరలో, పాల్గొన్న వారు ఆ కార్యక్రమంలో పాల్గొనడంలో తాము పొందిన ఆనందాన్ని వ్యక్తపరిచయారు.

### భిల్వారా, రాజస్థాన్



27 ఏప్రిల్, 2014 నాడు భిల్వారా లో యువత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పదమూడు మంది అభ్యాసీలు పాల్గొన్నారు. వారు భండారాలలో తమకు కలిగిన అనుభవాలను పంచుకొన్నారు. భండారాలలో పాల్గొనడానికి ఎలా సంసిద్ధులు కావాలో చర్చించారు. భండారాలలో పాల్గొనే ముందు కనీసం రెండు వ్యక్తిగత సిట్టింగులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం చర్చించిన మరొక ముఖ్య విషయం – భండారాలలో పొందిన స్థితిని దీర్ఘకాలం కాపాడుకోవడం ఎలా అన్నది. భండారాలు తిరుపూర్ లో జరిగినా, భిల్వారాలో జరిగినా వారందరూ ఇదే విధంగా సన్నద్ధులు కావాలని నిర్ణయించుకున్నారు.

### విజయవాడ, ఆంధ్రప్రదేశ్

మే 11, 2014 న జరిగిన యువజన సమావేశంలో చాలా మంది యువ అభ్యాసీలు పాల్గొన్నారు. "వ్యక్తిత్వ వికాసం", "అభ్యాసీ జీవితంలో ధనానికి ఉన్న పాత్ర" అన్న విషయాలను కార్యక్రమంలో చర్చాంశాలుగా తీసుకొన్నారు. సెంటర్ ఇన్‌ఛార్జ్ తమ ప్రారంభోపన్యాసంలో యువత ఎంతో శ్రద్ధగా, జాగరూకులై తమ విధులను తు చ తప్పకుండా నిర్వర్తిస్తూ, నైతిక జీవన విధానాన్ని వమ్ముచేయకుండా తమ జీవన శైలిని మలచుకోవడం, ఆధ్యాత్మికత ఆధారంగా జీవించడానికి తోడ్పడుతుందని చెప్పారు. సో॥ రామ చంద్ర వ్యక్తిత్వ వికాసంలో మానవ చేతన గురించి తమ



Youth Session continued...

ఉపన్యాసంలో వివరించారు. పదిమంది యువ అభ్యాసీలు వివిధ అంశాలపై దృశ్య వివరణా సంకలనాలను ప్రదర్శించారు. ఆ తరవాత, ఒక చర్చా కార్యక్రమం జరిగింది. ఈ ప్రదర్శనలు, మౌలిక సిద్ధాంత సూత్రాలు – వ్యక్తిగత అనుభవాల సమతుల్య సమ్మేళనంతో ఉన్నాయి. ఇందులో పాల్గొన్న అభ్యాసీలు తమకు ఎంతో ఉత్కృష్టమైన జ్ఞానార్థం బోధపడిందని, అది తమ భవిష్యత్కార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. మాస్టర్‌గారు 'ప్రేమ' అన్న అంశంపై చేసిన ప్రసంగం ఈ కార్యక్రమానికి గొప్ప ముగింపునిచ్చింది. అక్కడి వాతావరణంలో, ఆధ్యాత్మిక తేజోధారను అందరూ అనుభూతి చెందారు.



## కొత్తగూడెం, తెలంగాణా

ఏప్రిల్ 20, 2014 న, కొత్తగూడెం ఆశ్రమంలో ఆధ్యాత్మిక విలువలని అర్థంచేసుకుని, దృఢపరచుకోవడం, ఆశ్రమ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి ముఖ్య ఉద్దేశ్యాలతో ఒక కార్యక్రమం నిర్వహించబడింది. అశ్వాపురం, భద్రాచలం, పాల్వంచ కేంద్రాల యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్తిరోజంతా సాగిన ఈ కార్యక్రమం "అవకాశాలకు, పరిశ్రమకు యుక్త వయస్సు ఎందుకని సరైన సమయం?", "యువతగా మీ దృక్పథం ఏమిటి?", "యువ జన బృందాల ఉద్దేశ్యం ఏమిటి, ఆ బృందాల నిర్మాణాకృతి ఎలా ఉండాలి?" "సహజమార్గ యువతను దగ్గర చేయడానికి, స్ఫూర్తినిచ్చి ఉత్సాహపరచడానికి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి?", ఆశ్రమ కార్యకలాపాల్లో యువత ఎలా భాగస్వామి కాగలదు? అన్న అంశాలపై చర్చతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, మన భౌతిక, మానసిక శక్తి ఉపయోగించి ఇతరులకు ఒక మంచి ఉదాహరణగా ఎలా నిలువగలం అన్నదానిపై తమ ఆలోచనలు పంచుకోవడానికి ఎంతో సంతోషంగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో, యువత సంపూర్ణంగా పాలుపంచుకొనేందుకు వీలుగా, అంశాలనన్నింటినీ క్రియాత్మకంగా, వ్యక్తపరడానికి వీలుగా తయారుచేసారు.

## వారణాసి, ఉత్తర్‌ప్రదేశ్

మే 11, 2014 న వారణాసి కేంద్రంలో పూర్తి రోజు కార్యక్రమం జరిగింది. మిషన్ ప్రచురణలను అభ్యాసీలచేత చదివించడం ఈ కార్యక్రమపు ఉద్దేశ్యం. ఇందులో భాగంగా ఎంచుకున్న ఒక పుస్తకం నుండి క్విజ్ కార్యక్రమమం నిర్వహిస్తారు. చివరి సమావేశంలో "నా గురువర్యులు" పుస్తకం నుండి యాభై ప్రశ్నలు ఇచ్చి అరగంట సమయంలో వాటికి సమాధానాలు వ్రాయమన్నారు. అనంతరం సరైన సమాధానాలని పుస్తకంలో చూపిస్తూ వివరించారు. అభ్యాసీలు పుస్తకాలని మరింత నిశితంగా చదవాలని అభిప్రాయపడ్డారు. భోజనానంతరం "నా గురువర్యులు" పుస్తకం మీద చర్చ జరిగింది. కార్యక్రమాన్ని ఈ విధంగా నిర్వహించడంవల్ల అభ్యాసీలు రోజంతా ఎంతో ఆనందంగా పాల్గొంటున్నారు. సాయంకాలం సత్సంగంలో పాల్గొనేవారి సంఖ్య కూడా పెరిగింది.

## హార్ట్ టూ హార్ట్, ఇండోర్, మధ్యప్రదేశ్

జూన్ 15, 2014 న ఇండోర్ కేంద్రంలో హార్ట్ టూ హార్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సన్నాహాలు ఒక నెల ముందే మొదలయ్యాయి. అభ్యాసీలను తమ పరిచయస్తులలో ఆధ్యాత్మికతపై ఆసక్తి ఉన్నవారి వివరాలను సమర్పించాలని సూచించారు. మూడు వందలమందిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. వాలంటీర్లు వీలైనంత ఎక్కువ మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేవిధంగా చూశారు.

జూన్ పదిహేనున జరిగిన ఈ కార్యక్రమం లో నూట ఎనభై మంది పాల్గొన్నారు. "ఆధ్యాత్మికత – జీవితపు ముఖ్య అవసరం" అనే అంశం ఈ కార్యక్రమంలోని ప్రధాన ఉపన్యాసం. వివిధ ఉదాహరణలతో, వివరంగా దీని గురించి చెప్పడం జరిగింది. తరువాత, సహజ మార్గ సిద్ధాంతాలపైఒక దృశ్య వివరణను ప్రదర్శించారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమం తరువాత ఒక నలభై మంది సాధన ప్రారంభించాడానికి ఆసక్తి కనబరిచారు. వారికి మొదటి సిట్టింగ్ ఇవ్వడం కోసం హాలు లో ఒక వాలంటీర్ డెస్క్ ఏర్పాటు చేశారు. భోజన సమయంలో ఒక పది మంది వాలంటీర్లు వారితో పరస్పరంగా సంభాషించి, వారి సందేహాలకు సమాధానాలు చెప్పే ప్రయత్నం చేశారు.

ఈ కార్యక్రమం వాలంటీర్ల బృందానికి మాస్టర్‌గారికి సేవచేసే ఒక అపూర్వ అవకాశాన్ని కలిగించింది. ముప్ఫై మంది వాలంటీర్లు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేశారు.







## వేసవి శిబిరాలు

ఏప్రిల్, మే నెలల్లో భారత దేశంలోని వివిధ కేంద్రాలలో వేసవి శిబిరాలు నిర్వహించారు. ప్రతి కేంద్రంలో వాలంటీర్లు ఎంతో అంకిత భావంతో శిబిరాలని నిర్వహించి వాటిని విజయవంతం చేశారు. మంచి ప్రవర్తనను క్రమంగా అలవరచుకోవడానికి చిన్న పిల్లలని చైతన్యపరచడం లక్ష్యంగా ఈ శిబిరాలు నిర్వహించారు. ఫొటోగ్రఫీ, సంగీతం, చిత్రలేఖనం, కథలు చెప్పడం, ట్రెజర్ హంట్, కాగితాలతో సంచులు తెయారు చేయడం, చలన చిత్రాలు చూపించడం, క్విజ్ కార్యక్రమాలు, సంబరాలు, లఘు విజ్ఞాన ప్రదర్శనలు, అద్దకం, కాగితాలతో నగలు చేయడం వంటి కార్యక్రమాలతో పిల్లలని నిమగ్నులను చేశారు. విలువలతో కూడిన విషయాలతో మూగసైగలతో ఆటలు, లఘు నాటికలు, ఆటపాటలతో శిబిరాలు నిర్వహించడం వలన చిన్న పిల్లలు చాలా ఆనందంగా విలువల గురించిన విషయాలు తెలుసుకున్నారు. చర్చా కార్యక్రమాలు, ప్రశ్నలు, విజ్ఞాన దాయకమైన చలన చిత్రాలు పెద్ద పిల్లలకి చూపించారు. కొన్ని కేంద్రాలలో యువకులని ఆధ్యాత్మికతకి పరిచయం చేయడానికి మార్గాన్ని చూపించాయి.

**ముంబై** లోని, పన్వేల్ బి.యమ్.ఏ లో జరిగిన మూడు రోజుల శిబిరంలో నూట పది మంది పిల్లలు పాల్గొన్నారు. చివరి రోజు, పిల్లల్ని తోటి వారిలోని ఒక మంచి విషయాన్ని చేతిరుమాలు మీద వ్రాయమన్నారు. పిల్లలు వాటిని జ్ఞాపికగా తమతో తీసుకు వెళ్ళారు. కర్ణాటక లోని **రాయచూర్** కేంద్రంలో జరిగిన రెండు రోజుల శిబిరంలో దాదాపు ముప్పై మంది పిల్లలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న పిల్లలు చాలా ఆనందించామని, చాలా విషయాలు నేర్చుకున్నామని చెప్పారు. ఈ శిబిరాన్ని ఇంకొన్ని రోజులు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.

ఉత్తర్‌ప్రదేశ్ లోని **సీతాపూర్** లో జరిగిన తొమ్మిది రోజుల కార్యక్రమంలో అరవై మంది విద్యార్థులు పాల్గొన్నారు. యువతకు ఆధ్యాత్మికతను పరిచయం చేసే ఉద్దేశ్యంతో **బికానీర్** లోని యూ-కనెక్ట్ బృందంవారు అభ్యాసీకి చెందిన శిక్షణా కేంద్రంలో పది రోజుల శిబిరం నిర్వహించారు. సాధారణ విషయాలపైన, వ్యక్తిత్వ వికాసం వంటి విషయాలమీద ఉపన్యాసాలు, కార్యక్రమాలు ఈ శిబిరంలో పొందుపరిచారు.

**బెంగుళూరు** లోని బనశంకరి ఆశ్రమం లో జరిగిన శిబిరంలో దాదాపు అరవై మంది పిల్లలు పాల్గొన్నారు.

తమిళ్‌నాడు **తిరుచ్చి** ఆశ్రమంలో జరిగిన శిబిరంలో స్ఫూర్తినిచ్చే విషయాలు, హాస్యంతో కూడిన కార్యక్రమాలతోబాటు అగ్ని పట్ల జాగ్రత్తలు, రక్షణ గురించిన విషయాలు చెప్పారు. పిల్లలని జానకి ఫామ్ కి తీసుకు వెళ్ళారు. అక్కడ పిల్లలు బెల్లం తయారు చేయడం చాలా ఆసక్తిగా తిలకించారు.

**మణపక్కం** లో జరిగిన మూడు రోజుల కార్యక్రమం లో పిల్లలకి ఒక మొక్కని ఇచ్చి ఇంట్లో దానిని ప్రేమతో పెంచాలని, తమ అభివృద్ధితో సమానంగా అది పెరగాలని, తమ జీవితంలో సమతుల్యతను ఏర్పరచుకొనే స్ఫూర్తిని ఇచ్చేలా దాన్ని పెంచాలని సూచించారు. శిబిరంలో పాల్గొన్నవారు మే నెల మొదటిరోజుల్లో యూరోప్ జానపద నృత్యం 'మేపోల్'లో పాల్గొన్నారు. చాలామంది పిల్లలు శిబిరంలో వారి దైనందిన కార్యక్రమాలను, అనుభవాలను, అనుభూతులను తమ నోట్‌బుక్‌లో నమోదు చేసుకొన్నారు. పిల్లలు, గురువుగారి కృపకు










కృతజ్ఞతలు తెలిపడానికై ఒక గ్రూప్ ఫొటో, తాము తయారు చేసిన కాగితపు సంచి, మాస్టర్‌గారికి కానుకగా ఇచ్చారు.

**గోలా గోకర్ణ నాథ్** ఆశ్రమంలో నిర్వహించబడిన పది రోజుల క్యాంప్‌లో యాభై ఒక్క మంది ఉత్సాహితులైన పిల్లలు పాల్గొన్నారు. ప్రతిరోజూ, 'సరైన జీవనం నేర్చుకోవడం' అన్న యునెస్కో వారి పుస్తకంలో నుండి పాఠ్యాంశాలు అభ్యాసీ సోదరీ సోదరులకు వివరించబడ్డాయి. అలాగే, ఆరోగ్యం, సురక్ష, బ్యాంకింగ్, అటవీశాఖ, పోలీస్ శాఖ, రైల్వే శాఖలనుండి అహ్వానించబడ్డ నిపుణులు తమ తమ రంగాల గురించి ప్రసంగించారు.

**విశాఖపట్టణం**లో జరిగిన మూడు రోజుల కార్యక్రమంలో అన్ని వయస్సులకు చెందిన నూట ఇరవై మంది పిల్లలు పాల్గొన్నారు. విలువలపై ఆధారితాలైన అనేక కార్యకలాపాలతోబాటుగా మట్టిబొమ్మలను చేయడం, న్యూస్‌పేపర్‌తో గాలిపటాలను చేయడం లాంటి పనులు చేయించారు. ఫస్ట్ - ఎయిడ్ గురించి, సురక్షతతో ఉండడం గురించి కొన్ని సులువైన మెళకువలను పాల్గొన్నవారికి అందరికీ నేర్పారు.

మధ్యప్రదేశ్‌లోని **ఇండోర్** పట్టాణంలో నిర్వహించబడిన కార్యక్రమంలో నలభై మంది పిల్లలు పాల్గొన్నారు. పిల్లలు, ప్రతిరోజూ, ఐక్యత, సోదరభావాల అనుభూతిని ఇచ్చే పాటలు పాడారు. చివరిరోజున, ఈ మధనే కొన్న, చెట్లతో దూరంగా ఉన్న ఆశ్రమ ప్రదేశంలో నిర్వహించిన పిక్నిక్‌ను ఆనందించారు.

ఈ కాంప్‌లలో పాల్గొన్న పిల్లలందరూ ఇలాంటి వేసవి కాలపు కాంప్‌లలో ప్రతి సంవత్సరం పాల్గొనడంలోని ఆనందాన్ని ఎంతో ఉత్సాహంతో వెలిబుచ్చారు. చాలా కేంద్రాలలో పిల్లలు, ఈ కాంప్‌ల అవధిని పెంచాలని అభ్యర్థించారు. పాల్గొన్న పిల్లలందరికీ, వాలంటీర్లకూ, ఈ కాంప్‌లు మంచి విషయాలను ఉల్లాసంగా నేర్చుకొనే అవకాశం ఇచ్చాయి.



## ప్రకటన

పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో ఉన్న క్రెస్ట్ సంస్థ, ఇప్పటి నుండి ఒక రిట్రీట్ కేంద్రంగా పని చేస్తుంది. ఇది, ఇప్పటికే కేరళలోని మళంపుంజా, మహారాష్ట్రలోని పూణెలలో ఉన్న రెండు రిట్రీట్‌లకు తోడుగా ఉంటుంది. ఖరగ్‌పూర్‌లోని ఈ రిట్రీట్ సెంటర్, ముఖ్యంగా ఉత్తర భారత ప్రాంతంలోని వారి, ఇంకా ఈశాన్య భారత ప్రాంతంలో ఉన్న వారి అవసరాలను తీరుస్తుంది. క్రెస్ట్ సంస్థ తన పరిశోధన, విద్య, సాధన ఇంకా శిక్షణా కార్య కలాపాలను బెంగళూరులో కొనసాగిస్తుంది; ప్రస్తుతానికి ఇదొక్కటే, భారత దేశంలో ఇలాంటి కేంద్రంగా పనిచేస్తుంది.

## భిల్వారా, రాజస్థాన్

భిల్వారాలో పిల్లల కోసం, విలువలపై రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్నవారందరికీ మే పదకొండున ఒక సినిమాను చూపించారు. ఆ తరవాత అమ్మరూ పాల్గొనే విధంగా కొన్ని ఆటలను ఆడించారు. మే పదిహేడున నిర్వహించబడ్డ కార్యక్రమంలో పదిహేను మంది టీచర్లతోసహా, పదమూడు నుండి పదిహేడేళ్ళ వయస్సులో ఉన్న దాదాపు ఎనభై మంది యువత పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం, మాస్టర్‌గారి డి వి డి ప్రదర్శనతో ప్రారంభమైంది. ఆ తర్వాత విలువలపై ఆధారితాలైన కొన్ని వీడియోలు చూపబడ్డాయి - పాల్గొన్నవారందరినీ, ఆ వీడియోలు ఏ సందేశాన్ని ఇచ్చాయో తెలియజేయాలని అడిగారు.

మధ్యాహ్న భోజనం తర్వాత మాస్టర్‌గారి ప్రసంగం ఒకటి వినిపించారు. సకారాత్మక వైఖరి అవసరంపై ప్రసంగం తర్వాత, ప్రేమ, దయార్ద్రత, త్యాగం, ఇంక జీవన ప్రవాహంలో జరిగే ఇతర అంశాల గురించి అప్పటికప్పుడే రూపకల్పన చేయబడిన చిన్న నాటకాలలో అందరూ పాల్గొన్నారు. లక్ష్యానికున్న ప్రాముఖ్యతను వివరించే పైప్, బంతుల ఆట, ప్రేమ, సోదరభావం, ఐక్యత, సామరస్యత వంటి సద్గుణాలను అమ్మరికీ చూపింది. చివరి అంశంగా, గురువుకున్న ప్రాముఖ్యతను గురించి చర్చ జరిగింది. అందరూ ఈ కార్యక్రమాన్ని సంతోషంతో ఆస్వాదించారు.






## ముంబై, మహారాష్ట్ర

23 మే 2014 న, దాదాపు ఇరవై ఐదు మంది ఉపాధ్యాయులకు జుహూలోని బిల్లా–బోంగ్ అంతర్జాతీయ ఉన్నత పాఠశాలలో విలువల ఆధారిత విద్యపై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా విలువలపై ఆధారితాలైన తరగతులను పాఠశాలలో నిర్వహించడానికి వాలంటీర్లను ఆహ్వానించారు. సోదరి రాఖీ అరోరా విలువలపై విద్య గురించి పరిచయం చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆ తరువాత సోదరి లలిత, ఇంట్లోనూ, పాఠశాలలోనూ విలువలున్న విద్యాబోధనతో పిల్లలను సశక్తులను చేయాల్సిన అవసరాన్ని, సమాజంలో ఇప్పటి రోజులలో ఉన్న చెడు చేస్తున్న ప్రభావాన్ని గురించి చెప్పారు. ఆ తరువాత, తండ్రి బిడ్డల కథను వీడియో రూపంలో చూపడం జరిగింది. ఆ హృదయాన్ని కదలించి వేసే కథను చూసి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకోసం సమయాన్ని వెచ్చించాలని, పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని అక్కడి ఉపాధ్యాయులందరూ అనుభూతి చెందారు. కార్యక్రమానంతరం, కొంతమంది ఉపాధ్యాయులు అక్కడి వాలంటీర్లతో చర్చించారు. కొందరు దీన్ని గురించి సంపూర్ణ అవగాహన పెంచుకోవడానికి, ధ్యానం చేయడం ప్రారంభించడానికి ఉత్సుకతను చూపించారు.

## కర్కళ, కర్ణాటక

23 జూన్ 2014న, కర్కళ కేంద్రంలో నిర్వహించబడిన పూర్తి రోజు కార్యక్రమంలో పన్నెండు మంది అభ్యాసీలు పాల్గొన్నారు. మాస్టర్‌గారి ప్రసంగపు వీడియో ప్రదర్శన తరవాత, సోదరి నళిని, 'సాధనలో వైఖరికి ఉన్న పాత్ర' అన్న ఆ నాటి కార్యక్రమపు శీర్షికను అందరికీ పరిచయం చేసారు. ఆమె, సరైన వైఖరితో ఉండవలసిన విషయాన్ని గురించి, దశ నియమాల ఆచరణ సరైన వైఖరి పెంపొందించుకోవడానికి ఎలా తోడ్పడుతుందో వివరించారు. పాల్గొన్నవారందరికీ, వారి జీవితపు లక్ష్యం పైన, వారి దైనందిన సాధన పైన ఇవ్వబడిన కొన్ని ప్రశ్నలతో తమను తాము బేరీజు వేసుకోవాలని సూచించడం జరిగింది. సకారాత్మక వైఖరితో ఉండాల్సిన అవసరం గురించి ఆమె నొక్కి వక్కాణిస్తూ, మన పురోగతికి అడ్డంకులైన విషయాల గురించి విశదీకరించారు. ఆ దృశ్య వివరణలో ఆమె, మాస్టర్‌గారి ప్రసంగాలలోని భాగాలను పొందుపరచారు. మధ్యాహ్న భోజనం తరవాత ఒక సామూహిక చర్చ, వైఖరి పై కొన్ని కథలు చెప్పుకోవడం జరిగింది. కార్యక్రమం చివరలో, అభ్యాసీలు రెండు సమూహాలుగా, చెప్పిన కథల ఆధారంగా రెండ్రెండు చిన్న నాటకాలు అభినయించారు. సాయంత్రపు సత్సంగ్‌తో ఆనాటి కార్యక్రమం ముగిసింది.



## షోలవందన్ ఆశ్రమం, తమిళనాడు



'సహజమార్గము – కుటుంబ జీవితము' అన్న అంశంపై ఒక్కరోజు కార్యక్రమంలో పాల్గొనడానికి, మే ఇరవై అయిదవతేదీన, మదురై, వాడిపట్టి, ఉసిలాంపట్టి, చిన్నాలపట్టి, బట్లగుండు నుండి వచ్చిన నూటయాభై మంది అభ్యాసీలు, షోలవందన్ ఆశ్రమంలో సమావేశమయ్యారు. చెన్నైకి చెందిన సోదరి కస్తూరి వెంకటాచలం, మదురై నుండి వచ్చిన సోదరులు పళనియప్పన్, చిన్నాలపట్టి కేంద్రం నుండి వచ్చిన సోదరి సావిత్రి వక్తలుగా ఆహ్వానించబడ్డారు.

జన్మజన్మాంతరాలలో గురుశిష్యుల అనుబంధం కొనసాగుతుందన్న విషయాన్ని తన ప్రసంగంలో వెల్లడి చేస్తూ, సోదరి కస్తూరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సో.॥ పళనియప్పన్ ఐదవ, ఏడవ నియమాలను బాగా వివరిస్తూ, కష్టాలు భగవంతిని నుండి వచ్చిన ఆశీర్వాదాలన్న సందేశాన్ని అద్భుతంగా అందరికీ అందజేశారు. సోదరి సావిత్రి తమ ప్రసంగంలో కుటుంబ జీవనం అభ్యాసీలకు ఎంత ముఖ్యమో తెలియజేసారు. మధ్యాహ్న భోజనం తరవాత, సహజమార్గ సాధన ఆరంభించిన తరవాత అభ్యాసిలు తమలో వచ్చిన మార్పుల గురించి ఒక సామూహిక చర్చ జరిగింది. సోదరి కస్తూరి ఒక చిన్న ప్రసంగంతో చర్చను ముగించారు. సాయంత్రపు సత్సంగ్‌తో కార్యక్రమం ముగిసింది.

# గాంగ్‌టాక్ ఆశ్రమం , సిక్కిం

## కాంతి కేంద్రము




సిక్కిం, తూర్పు హిమాలయాలలో ఉన్నతమైనదైన కాంచన్‌జుంగా పర్వతపు ఒడిలో ఉన్న ఒక పర్వతప్రదేశ రాష్ట్రం. గాంగ్‌టాక్ ఈ రాష్ట్ర రాజధాని. సిక్కిం రాష్ట్రానికి మూడు వైపులా, మూడు అంతర్జాతీయ సరిహద్దులు ఉన్నాయి – పశ్చిమాన నేపాల్, ఉత్తరాన టిబెట్, ఇంకా తూర్పున భూటాన్ దేశాలు ఉన్నాయి. ఈ భూభాగం, ప్రకృతి చేకూర్చిన సంపూర్ణ వైవిధ్యతతో, వేగంగా పారే సెలయేర్లకు, ఎత్తులో ఉన్న సరస్సులకు, హిమానీ నదాలకు, అడవులకు పేరొందినది.

గాంగ్‌టాక్ కేంద్రం, ఒక అభ్యాసీ ఇంటిలో ఆదివారపు సత్సంగ్‌లు నిర్వహించబడుతూ, నవంబర్ 2005 లో ప్రారంభింపబడింది. మాస్టర్‌గారు నవంబర్ 2009 లో సిక్కిం రాష్ట్రాన్ని సందర్శించారు. ఆయన గాంగ్‌టాక్‌లో మూడు రోజులు ఎంతో సంతోషంతో గడిపారు. అక్కడ ఉండడం ఆయనను ఆనందభరితులను చేసింది. వారి ఆ సందర్శన సమయంలోనే గాంగ్‌టాక్‌లో ఒక ఆశ్రమం నిర్మించాలన్న ఆలోచన అంకురించింది.

2011 లో, సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం మిషన్‌కు 0.33 ఎకరాల భూమిని ఇవ్వడానికి ఆదేశాలను ఇచ్చింది. ఆ భూమి, గాంగ్‌టాక్ పట్టణపు నడిబొడ్డున ఉంది. మాస్టర్‌గారు అక్కడ ఆశ్రమాన్ని నిర్మించడానికి అనుమతిని ఇచ్చారు. అక్కడికి వెళ్ళడానికి ఒక రోడ్డు, సరిహద్దు గోడలను నిర్మించే పని 12 సెప్టెంబర్ 2011 లో ప్రారంభమయ్యింది. ప్రకృతి, మానవుల సంకల్పాన్ని, శ్రద్ధను పరీక్షిస్తుంది అన్నదానికి నిదర్శనంగా, నిర్మాణం ప్రారంభమైన ఆరు రోజుల తరువాత, ఒక పెద్ద భూకంపం సిక్కిం రాష్టాన్ని కదలించివేసింది. దాంతో, నిర్మాణపు ప్రమాణాలను మార్చి, భూకంపాలను తట్టుకొనే విధంగా మళ్ళీ రూపకల్పన చేయడం జరిగింది. మార్చ్ 2012 లో ఆశ్రమ నిర్మాణం మళ్ళీ ప్రారంభమైంది. లోతైన, ఎగుడు దిగుడుగా ఉన్న భూప్రాంతం, అతివృష్టులు లాంటి ప్రకృతి సిద్ధమైన పరిస్థితులను మాస్టర్‌గారి దివ్య కృపతో అధిగమించగలిగారు. మాస్టర్‌గారి నిర్దేశానుసారం, భవంతి బయటకు కనపడే భాగమంతా అక్కడి సహజ పరిసరాలతో కలసిపోయేలా రూపకల్పన చేయబడింది. ఒక చిన్న ప్రాంతంలో నిర్మింపబడినప్పటికీ, ఈ ఆశ్రమంలో అన్ని సదుపాయాలూ ఉన్నాయి – రెండు వందలమంది కూర్చోవడానికి వీలున్న ధ్యాన మందిరము, మిషన్ అధ్యక్షుల కార్యాలయము, భోజనశాల, సరుకులు భద్రపరచుకొనే గదితోబాటుగా ఉన్న వంట గది, ఆశ్రమ నిర్వాహకుల నివాసము, పిల్లలకోసం గది, ఇంకా ఒకేసారి ఇరవై మంది అభ్యాసీలు ఉండడానికి అనుకూలంగా గదులు, మరుగుదొడ్లు ఉన్నాయి.

ఇరువైపులా మంచినీటి సెలయేర్లు, వాయువ్యంలో (ఉత్తర పశ్చిమం) ఒక అందమైన లోయలతో ఆ ఆశ్రమ ప్రాంతం ఉంది.

మాస్టర్‌గారు, 22 జూలై 2013, గురుపౌర్ణమి రోజున చెన్నై నుండే ఈ ఆశ్రమ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆశ్రమపు డి.వి.డిని గాంగ్‌టాక్ నుండి వెళ్ళిన అభ్యాసీలు చెన్నైలో, మాస్టర్‌గారి సమక్షంలో చూపించారు. ప్రారంభోత్సవం ముగిసిన తరువాత, మాస్టర్‌గారు, "... బాబూజీ గారు అనుమతి ఇస్తే..., నేను ఈ ఆశ్రమాన్ని చూడాలని ఉంది కమలేష్..." అని సోదరులు కమలేష్‌తో, ఇంకా అక్కడ ఉన్నవారితో అన్నారు.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2014 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.